

# పెద్ద ప్రాజెక్టును కాపాడండి

❑ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు




**కొత్తగూడెం ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట మండలం గుమ్మడవెల్లి పెద్ద వాగు ప్రాజెక్టు శిథిలం కాకుండా కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు 1975 సంవత్సరం దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టు నేటికీ 50 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో 2024. జులై 18 తారీఖున గుమ్మడవల్లి పెద్ద వాగు ప్రాజెక్టు అధికారుల అలసత్వం వలన తెగిన విషయం విదితమే. ప్రాజెక్టు మూడు కిలోమీటర్ల మేర ఉన్నటువంటి కట్ట పూర్తిగా డామేజ్ అయింది. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు సమక్షంలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషనర్ హుస్సేన్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, సంబంధిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇతర ఉన్నత అధికారుల సమక్షంలో ప్రాజెక్టుని సందర్శించారు. తూ తూ మంత్రంగా రింగుబండ నిర్మాణం కనీసం మీటర్ నీళ్లు కూడా ఆగని దుస్థితి ఈ దుస్థితిని ప్రత్యక్షంగా గమనించినటువంటి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషనర్ హుస్సేన్ నాయక్ 2025 మార్చి 17వ తారీకు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో సందర్శించి రెండు రాష్ట్రాల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రి వర్యులతో మాట్లాడి ప్రాజెక్టుని త్వరగాపూర్తి చేయించే దిశగా తీసుకెళ్తానని అని చెప్పి ఉన్నారు కనుక మాకు ఈ ప్రాజెక్టు కింద ఉన్నటువంటి 30 వేల ఎకరా ఆయకట్టు రైతులకు జీవం పోస్తారని ఆయకట్టు రైతులు ఆశభావం వ్యక్తం చేశారు. తాజాగా, శుక్రవారం, ఎస్టీ కమిషనర్ ను, రాష్ట్ర ఇరిగేషన్ ఉన్నతధికార్లను కలిశారు. గుమ్మడవల్లి పంచాయతీ నుంచి పుట్ట సత్యనారాయణ, చీమడబోయిన శీను, సాయల వీరబాబు, శెట్టిపల్లి కృష్ణారెడ్డి, కొండపాటి శ్రీరామ చంద్రమూర్తి, దేరంగుల దుర్గయ్య, గారపాటి పుల్లారావు, ఆంధ్ర నుండి చాపర్ల శ్రీనివాస్ రావు పాదం రమేష్ కొర్రి రామారావు కే.లక్ష్మయ్య కే.విజయ్ పాల్గొన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

❑ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి

జిల్లా అనుబంధం

30 ఆగస్టు,2025 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకూడదు

❑ విద్యార్థులు చదువును అభ్యసించి, ఉన్నత స్థాయికి చేరాలి

❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

❑ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్





**కొత్తగూడెం ఆగస్ట 29 నవభూమి ప్రతినిధి:** తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

❑ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** శుక్రవారం సాయంత్రం 07.22 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది. ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

# మాజీ ఎమ్మెల్యే గుమ్మడికి భారతరత్న జయప్రకాష్ నారాయణ స్మారక అవార్డు






**టేకులపల్లి ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** లోక్ నాయక్ భారతరత్న జయప్రకాష్ నారాయణ స్మారక అవార్డు 2025 సంవత్సరానికి గాను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు మహబూబ్ నగర్ లోని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ అవార్డు బహుకరణలో భాగంగా గుమ్మడి నరసయ్యకు ఈ నెల 25వ తేదీన కళాశాలలో అవార్డు, ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. అదేవిధంగా వీటితోపాటు లక్ష రూపాయల నగదును కూడా అందజేశారు. గుమ్మడి నరసయ్య ఇల్లందు నియోజకవర్గానికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రవి కుమార్ మాట్లాడుతూ, ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన గుమ్మడి నరసయ్య తనకంటూ వ్యక్తిగతంగా ఆస్తులు ఏమి కూడబెట్టుకోలేదని, ప్రజాసేవయే పరమార్ధంగా పనిచేశారని, నిరంతరం జనం మధ్యలో ఉంటూ సౌమ్యుడిగా ప్రజా హృదయాల్లో స్థానం సంపాదించారని, ఆయన జీవితం తెరచిన పుస్తకమని, నేటి తరాలకు అదేవిధంగా రాబోయే కాలంలో కూడా ఆదర్శప్రాయుడిగా, త్యాగజీవిగా, స్ఫూర్తిప్రదాతగా నిలిచారని ఆయన ప్రశంసించారు. గుమ్మడి నరసయ్యకు తమ కళాశాల తరఫున ఈ అవార్డు ప్రధానం చేయడం తమకెంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గుమ్మడికి ఈ అవార్డు రావడం పట్ల వివిధ పార్టీల నాయకులు హర్షం వెలిబుచ్చారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మచారి హర్షం వ్యక్తం చేస్తూ, గుమ్మడికి శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రాధమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం: ఎంపిడిఓ తాళ్లూరి రవి




**జూలూరుపాడు, ఆగస్ట్ 29 (నవభూమి ప్రతినిధి)-** జిల్లా కలెక్టర్ ఆదేశంలో మేరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు త్రాగు నీరు, విద్యుత్, మరుగు దొడ్లు తది తర సౌకర్యాలు కల్పించడం కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి మండల విద్యాధికారి జుంకీలాల్ తో కలిసి 11 ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఏ ఏ పాఠశాలలో ఏది అవసరమో పరిశీలించారు. సమగ్ర నివేదిక తయారు చేసి కలెక్టర్ కు సమర్పించనున్నారు.

# సమావేశానికి గైర్హాజరైన ప్రభుత్వ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**గార్ల, నవభూమి, ఆగస్టు 29:** సమీక్ష సమావేశానికి హాజరు కాని పలు శాఖల అధికారులపై ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. గార్ల రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడం, వైద్య, ఆరోగ్య, పశు వైద్య శాఖ, అధికారులు ఆలస్యం హాజరు కావడం పట్ల వారిని మందలించారు. సమావేశానికి హాజరు కావాలని సమాచారం అందిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన అయా శాఖలపై అధికారులపై చర్యలకు ఎమ్మెల్యే కనకయ్య జిల్లా కలెక్టర్ కు సిఫార్సు చేశారు. యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు యూరియా అందేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ, సొసైటీ అధికారులకు సూచించారు. మండలంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడితే మండల ట్రాన్స్ కో ఏఈ నుంచి ఏలాంటి సమాచారం ఉండదని, రైతులు, గృహ వినియోగదారులకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ అంతరాయం పై ప్రజలకు తెలపాలని ట్రాన్స్ కో ఏఈ మహేందర్ బాబు కు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరంగా ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజల దరి చేర్చేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే అయా శాఖల అధికారులు వారికి అందుబాటులో ఉండాలని, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన పేదలకు రుణాలు అందించేందుకు ఐకేపీ అధికారులు చర్యలు తీసుకోవడం, గృహాలు పూర్తి అయ్యేందుకు ఎల్లవేళలా పరిశీలన జరపాలని సంబంధిత శాఖాధికారులు సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని వీడి ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కనకయ్య కోరారు. తొలుత మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన ప్రజలకు మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాం బాబు, గార్ల తహశీల్దార్ శారద, ఎంపిడిఓ మంగమ్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో యుద్ధ ప్రాతిపాదికన పారిశుధ్య పనులు చేపట్టాలి



**గార్ల, నవభూమి, ఆగస్టు 29:** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో గ్రామ పంచాయితీలలో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, తక్షణమే సంబంధిత అధికారులు పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు కోరారు. గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామంలో కె.బాల అధ్యక్షతన గురువారం జరిగిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరంన్నర నుండి గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల పంచాయతీల పాలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో డ్రైనేజీ లు చెత్తాచెదారం తో నిండి ఉన్నాయని,పిచ్చి మొక్కలు పెరిగి దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. అనేక గ్రామాల్లో వీధి లైట్లు మరమ్మత్తులకు గురై ప్రజలు నడవడానికి అవస్థలు పడుతున్నారయన్నారు. విష జ్వరాలు ప్రబలకు ముందే గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని లేనిపక్షంలో గ్రామ పంచాయతీల కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, సిహెచ్.ఎల్లయ్య, శాఖ కార్యదర్శి వి.కొండయ్య,మాజీ ఎంపిటీసి వి.పద్మ, సభ్యులు వి.వీరభద్రం,జి.సీతారాం, బి.నరేష్,బి.ఝాన్సీ, జి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం మరింత బలపడాలి

- శ్రీ ఉషా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణం వైద్యరంగంలో మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ



ఉషా మల్టీ స్పెసిలిటీ అండ్ డయాలసిస్ ఆస్పత్రిని శుక్రవారం అయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల ఆధునిక వైద్య సౌకర్యంలో అందుబాటులోకి వస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం లాభాల కోసం కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో అవసరమైతే ఉచిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యసేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వము కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి, పేదలకు సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ మెంతిని సాగర్ ఆద్వర్యంలో విజయ్ బ్లడ్ బ్యాంక్ ఉచిత రక్తదాన సేవలు



**మణుగూరు ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం మోతె గ్రామానికి చెందిన మెంతిని సాగర్ కు గత రెండు సంవత్సరలుగా విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫర్ అసోసియేషన్ సంస్థలో ఇంచార్జ్ అవకాశం వచ్చింది. ఆ అవకాశం ఇచ్చింది విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు (ఫౌండర్) అయినటువంటి వి. వి విజయ్ కుమార్. విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫర్ అసోసియేషన్ సంస్థ లో ఉచిత రక్తదానం ఉంటుంది. ఇందులో ఎవరికి ఏమి డబ్బులు రావు కానీ పదిమంది కి మంచి చేసే అవకాశం ఉంటది అని వి వి విజయ్ కుమార్ చెప్పి, ఈ అవకాశం ఇచ్చారు. మెంతిని సాగర్ ఈ విజయ్ బ్లడ్ బ్యాంక్ సంస్థ లో 100 మందికి అయినా మంచి చేసే అవకాశం ఉంది అని వచ్చిన ఈ అవకాశంన్ని ఉపయోగించుకొని తన వంతు సహాయంగా ఎవరికైన బ్లడ్ అవసరం అయితే తనవంతు వీలైంత వరకు డోనర్స్ సహాయంతో ఎంతోమంది ప్రాణాలను నిలపెడుతున్నారు. ఈ రోజుల్లో ఎక్కడైనా బ్లడ్ అవసరం వస్తుంది. బ్లడ్ తక్కువ ఐయ్యిందని, యక్సిడెంట్ అయ్యి బ్లడ్ తక్కువ అయ్యిందని, డెలివరీ టైం లో బ్లడ్ తక్కువ అయ్యి, తలసేమియా, ఆపరేషన్ కు కూడా ఇలా ప్రతి దానికి ఎవరికో ఒకరికి బ్లడ్ అవసరం పడుతుంది. కానీ రక్తదాతలు తక్కువ ఉండండం వల్లనా ఇంకా కొంతమంది కి రక్తం అందాక ఇబ్బంది పడుతున్నారు. రక్తం ఇవ్వడం వల్లనా కూడా చాలా ప్రయోగాలు ఉన్నాయి. రక్తం ఇవ్వడం వాళ్ళ ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము, దయచేసి రక్తం ఇవ్వడం వల్లనా ఇబ్బందులు వస్తాయ్ అనే భయం వదిలేసి రక్తదాతలు ముందుకు రావాలని కోరుకుంటూ మీ విజయ్ బ్లడ్ బ్యాంక్ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ మెంతిని సాగర్ తెలిపారు

# బాల భారతి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం



**తల్లాడ, నవభూమి,ఆగష్టు 29:** తల్లాడ గ్రామంలో బాల భారతి విద్యాలయంలో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాష పై పట్టు సాధించేందుకు విద్యార్థులు తెలుగులో గేయాలను ఆలపించారు. బాల భారతి విద్యాలయం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బాల భారతి విద్యాలయం డైరెక్టర్ కోటగిరి శ్రావణి, కె ఎస్ ఎం ప్రిన్సిపాల్ టీ రామారావు, తెలుగు పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సెప్టెంబర్ 14 న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29 :** గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి తో కలిసిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు మిలాదున్నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి సెప్టెంబర్ 14 న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు

# హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి

## విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మంగముడి



**జూలురుపాడు, ఆగస్ట్ 29 (నవభూమి ప్రతినిధి)–** హాకీ మాంత్రికుడు క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఏర్పాటు చేసి క్రీడలలో నైపుణ్యత సాధించిన క్రీడా కారులను వారి సేవలను కొనియాడుతూ కార్య క్రమాలు నిర్వహిస్తారు. అందులో బాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి,



ప్రముఖ వ్యాపారి ఎరువులు పురుగు మందుల వ్యాపారుల సంఘం మండల అధ్యక్షులు మంగముడి నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. వివిధ క్రీడా విభాగాలలో విజేతలైన వారికి మంగముడి తన సొంత ఖర్చులతో బహుమతులను అందించారు. ఆయన చేత బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు, వ్యాయామం, యోగా ఒక బాగం కావాలని సూచించారు.విద్యానంతరం ఉద్యోగాలకు సైతం క్రీడా కోటా లో ఉపాధి పొందవచ్చున్నారు.భౌతిక, మానసిక ఆరోగ్యం తో పాటు స్నేహ భావం పెరుగుతుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలైన భారతీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు మంగముడి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాపకొల్లు ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, సూరపనేని శాంత కుమారి,సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియాలో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి

■ **కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ప్రభావిత మాజీ ప్రజా ప్రతినిధుల డిమాండ్**

**రుద్రంపూర్ ఆగస్టు 29 నవభూమి:** కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని ఓపెన్‌కాస్ట్ (ఓసి) ప్రభావిత పంచాయతీల నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు, రిటైర్డ్ కార్మికుల వారసులు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. వారి వివరాల ప్రకారం, సింగరేణి పరిధిలోని కాంట్రాక్ట్ కార్మిక ఉద్యోగాలు, ఓసిలో మట్టి పనులు నిర్వహించే కంపెనీల్లో స్థానిక నిరుద్యోగులను పక్కన పెట్టి, దూర ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డుల విభాగంలో 25 మందిని నియమించగా, వారిలో ఒక్కరికి కూడా స్థానికులకు అవకాశం ఇవ్వలేదని వారు విమర్శించారు. సింగరేణి హెడ్‌ఆఫీస్ పరిధిలో, సత్తుపల్లి ఏరియాలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకే



ఉద్యోగాలు ఇస్తున్నప్పటికీ, కొత్తగూడెం ఏరియాలో మాత్రం ఈ నిబంధనలను పాటించడం లేదని వారు తెలిపారు. దీంతో స్థానికుల నిరుద్యోగ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా వీకే ఓసిపి లో మట్టి పనులు నిర్వహించే కంపెనీలు, సెక్యూరిటీ గార్డుల నియామకాల్లో కూడా స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, లేకపోతే తప్పనిసరిగా ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రభావిత పంచాయతీల నిరుద్యోగులకు హక్కు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూల రవీందర్, భూక్య రవి, ప్రశాంత్, కల్లేపల్లి శివశంకర్, సతీష్, గుండ శ్రీను, గుమ్మడి సాగర్, భూక్య ప్రేమ్ స్థానిక ప్రజా ప్రతినిధులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# యూరియా కొరత నివారణలో పాలకులు విఫలం

**గార్ల, నవభూమి, ఆగస్టు 29:** యూరియా కొరత పాలకుల సృష్టేనని,రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎకరాకి మూడు కట్టలు ఇవ్వాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జడ సత్యనారాయణ అన్నారు. యూరియా కొరతను అరికట్టాలని గార్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలి సంఘం, న్యూ డెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కావాలని చెప్పి రైతులు నిద్రలేని రాత్రులు అనుభవిస్తున్నారని, యూరియా కోసం చకోర పక్షుల్లాగా ఎదురు చూస్తూ చెప్పులు, ఇటుకలు, మట్టి పెడ్డలు లైన్ లో పెడుతున్నారన్నారు. మండలంలో అనేక చోట్ల వరి పొట్ట దశకు రాగా పత్తి పూత దశకు వచ్చిందని వాటికి మూడుసార్లు యూరియా చేయాల్సి ఉంటుందని, మూడు కట్టల అవసరముండగా ఆధార్ కార్డు, పాస్ పుస్తకం ఉన్నటువంటి వాళ్లకే యూరియా ఇస్తున్నారన్నారు. సీజన్ దాటిపోయిన తర్వాత యూరియా ఇచ్చిన ఫలితం లేదని, యుద్ధ ప్రాతిపదికన యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులను యూరియా అడిగితే త్వరలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని చెప్తున్నారని అధుని దశలో యూరియా రాకుండా తర్వాత వచ్చిన



ఫలితం లేదని అన్నారు. ఆధార్ కార్డు పాస్ పుస్తకంతో సంబంధం లేకుండా ఎకరానికి మూడు కట్టలు యూరియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు పాలెపు వెంకటేశ్వర్లు, బొమ్మగంటి రాధా, జి వెంకన్న, మాన్య, లక్ష్మయ్య, సైదులు, ఉపేంద్ర, నాగమణి, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాది కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్‌కు ఆమోదం

## ప్రశాంత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శం కుమార్



**రుద్రంపూర్ ఆగస్టు 29 నవభూమి:** కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతం అయినటువంటి జిఎం సాలెం రాజుకు వినతి పత్రం అందజేసిన పాత్రికేయులు, సీనియర్ జర్నలిస్ట్ శం కుమార్. ప్రశాంత్, మహంకాళి కనకారావు ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి జిఎం కార్యాలయంలో కలసి అందజేశారు. జిఎం సాలెం రాజు పాత్రికేయులతో మాట్లాడి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్, ఎలక్ట్రాన్ మీడియా, మిత్రులు బి భూక్య ప్రేమ్ కుమార్, టి వినోద్ బాబు, డి వికాస్, పి ఉపేందర్ నాయుడు, బానోత్ రాము నాయక్, వి నాగయ్య, టి రాందాస్, ఆర్ నాగేశ్వరరావు, వెన్నం సతీష్ , పాల్గొన్నారు.

# గణనాధుని పూజలలో గంటా



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 29 :** విఘ్నలను తొలగించేవాడు తొలి పూజలు అందుకునేవాడు విఘ్నేశ్వరుడని గంటా శ్రీనివాసరావుఅన్నారు. మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక మండపమును శుక్రవారంఆయన సందర్శించి గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువకులుఎంతో ఉత్సాహంతో ఏర్పాటు చేసే గణేష్ నవరాత్రి ఉత్సవాలతో గ్రామా లలో సామాజిక సమానత్వం వెల్లివిరియా లని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో గ్రామస్తులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. భక్త సులుభుడు సర్వకార్యాల్లో సమస్తవిఘ్నలను తొలగించి తనభక్తులకు ఐశ్వర్యాన్ని,యశస్సును ఆ గణనాథుడు ప్రసాదిస్తాడని అన్నారు. పూజించిన భక్తు లకు సకల మనోకార్యాలు సిద్ధింపచేసే వాడు వినాయకుడని, ఆరాధించిన వారిని అనుగ్రహించి వారిలో ఆత్మవిశ్వాసం బల పడేలా అనుగ్రహిస్తాడని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాలతో నవరాత్రి ఉత్స వాలను జరుపుకోవాలని సూచించారు.

# భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**(1 వ పేజీ తరువాయి)** వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదు

- నేటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం అసమర్థ ప్రభుత్వానికి నిదర్శనం
- విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి
- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ






**ఇల్లెందు ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యారంగ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. శుక్రవారం పి డి ఎస్ యు విద్యార్థి పోరుబాటయాత్ర ఇల్లెందుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో విద్యార్థులు స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో గడిచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యను విధ్వంసం చేశారని అందుకే తెలంగాణ సమాజమంతా ఏకమై కెసిఆర్ ని గద్దె దించారని కెసిఆర్ పై ఉన్న వ్యతిరేకతను మూటగట్టుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని అభివృద్ధి చేయకుండా కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వ విద్యను మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని రెండు సంవత్సరాలు గడిచిన నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వంగా ప్రఖ్యాతి తెచ్చుకుందని వారు అన్నారు. స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యను అస్తవ్యస్తంగా మారుస్తూ దిశా నిర్దేశం లేకుండా గందరగోళానికి గురిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ విద్యను పాతరేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులకు స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెలా శివ ప్రశాంత్, బి. సాయికుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన షెడ్యూల్ కులాల వసతి గృహాలు అపరిశుభ్రంగా ఉండి మురికివాడల్లా మారిపోయాయని, విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు ఇవ్వకుండా కాలం యల్ల తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు కనీసం డోర్లు కూడా లేవని, రక్షిత మంచినీరు విద్యార్థులకు అందించే పరిస్థితి లేదని, వర్షాకాలంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న క్రమంలో కనీసం మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో ఐటీడీఏ విద్యాశాఖ ఉందని అన్నారు. విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించిన అంశాలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని పెండింగ్ చార్జీలు విడుదల చేయాలని, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పి డి యస్ యూ విద్యార్థి పోరుబాటయాత్ర కు సంఘీభావంగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ శావలి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో రాసుకున్న బద్ధంగానైన కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, విష్ణువర్ధన్, జార్జ్, సంధ్యా, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా, నానో డిఏపి ఉపయోగాలపై రైతులకు అవగాహన

- పెట్టుబడి తక్కువ... దిగుబడి ఎక్కువ
- రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి
- మోతాదుకు మించి యూరియాను వాడొద్దు
- కామేపల్లి ఏవో భూక్య తారా దేవి



**కామేపల్లి, నవభూమి, ఆగష్టు 29 :** కామేపల్లి లో రైతులకు పత్తి,వరి,మిరప పంటలపై నానో యూరియా,నానో డి ఎ పి ఉపయోగాల పై మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి శు క్రవారం అవగా హన కల్పించారు. వ్యవసాయంలో నూత నంగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని రైతులు అలవర్చుకోవాలని అప్పుడే రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. నానో డిఏపి,నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన ప్రత్యేక రకమైన ద్రవరూప మైన ఎరువు ద్వారా మొక్కల పత్రాల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్క లోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూ పే అవకాశం ఉందని తెలిపారు. ప్రారంభ దశలో మొక్కలకు భాస్వరం ఎరువులు వాడడం ద్వారా వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని వేరు వ్యవస్థ బాగా పెరిగిన ప్పుడే పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడి ఇచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బాస్వరం ఎరువుల ద్వారా పూత దశలో కూడా మంచి సానుకూల ప్రభా వం ఉండే అవకాశం ఉంటుందని క్షేత్ర స్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయిన 20.20.0.13, డిఏపి, యూరియా లను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని,అదేవిధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40% మాత్రమే పంట తీసుకోవ డం జరుగుతుందన్నారు. మిగతా ఎరువు లు వృధాగా పోయే అవకాశం ఉంటుంద ని ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా,నానో డిఏపి విధానంలో పత్ర రంధ్రాల ద్వారా భాస్వ రం ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రై తుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతుందని తెలిపారు. రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహం,రైతులు అంతోటి అచ్చయ్య,అజ్మీర రాందాస్,కొర్ర రాములు, దుగ్గి కృష్ణ, అజ్మీర శంకర్, అజ్మీరా రమే ష్, అజ్మీర అర్జున ,కంపసాటి సురేష్, హనుమంతు,శ్యాము తదితరులు పాల్గొ న్నారు.


## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం



**కొత్తగూడెం ఆగస్టు 29 నవభూమి:** ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐ ఎస్ జీ ఎఫ్ ), ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ గిల్డ్ సభ్యురాలు చుంచు అంజమ్మ కుమారుడు సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి బస్టాండ్ సెంటర్,పోస్టాఫీసు సెంటర్ల లో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం లో భాగంగా భోజన ప్యాకెట్ లు, వాటర్ బాటిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, ఉమెన్స్ గిల్డ్ కోఆర్డినేటర్ లోగాని జ్యోతి రాణి ,ఎస్జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ సభ్యురాలు చుంచు అంజమ్మ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కుంకుమ పూజ





**టేకులపల్లి ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా పల్లెల్లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల కంటిన్యూలో పూజల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ కన్నుల పండుగగా కొనసాగింది. టేకులపల్లి క్రాస్ రోడ్డులో పూజకు మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు. కుంకుమ పూజ కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని తమ వెంట భక్తులు తీసుకొని పూజలో పాల్గొన్నారు. పురోహితులు మంతోజు పవన్ కుమారా చార్యులు కుంకుమ పూజ మహిళల చేత సాంప్రదాయ రీతిలో నిర్వహింప చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమానికి రావడంతో గణేష్ మండపంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది. ఈ సందర్భంగా భక్తులు తీసుకువచ్చిన వివిధ రకాల ప్రసాదాలు నైవేద్యాలు పురోహితులు స్వామివారికి సమర్పించారు. శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారు కుంకుమ పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. పూజానంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బైక్‌ల దొంగను పట్టుకున్న చందానగర్ పోలీసులు

### పాత నేరస్తుడు అబ్దుల్ నయీమ్ అరెస్ట్

### రెండు బైక్‌లు, ఒక ట్రాలీ ఆటో స్వాధీనం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 29:** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగ వద్ద నుండి రెండు బైకులు, ఒక ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణ గుట్టకు చెందిన పాత నేరస్థుడు షేక్ అబ్దుల్ నయీమ్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డాడు. సీసీటీవీ కెమెరాలు, ఆధారాల సహాయంతో చందానగర్ క్రైమ్ విభాగం సిబ్బంది దొంగను పట్టుకున్నారు. దొంగ చోరీ చేసిన ఫ్యాషన్ ప్రో, హీరో గ్లామర్ బైకులు, ఒక ట్రాలీ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలుమార్లు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

# ఉద్యోగాలు ఇస్తేనే భూములు ఇస్తాం

**మణుగూరు ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లో ఓసి విస్తరణ కోసం చేపడుతున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు శాశ్వత ఉద్యోగాలు ఇస్తేనే భూములు ఇస్తామని ఆదివాసి ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. శుక్రవారం మణుగూరు గిరిజన భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో సభ్యులు పలు డిమాండ్లను సింగరేణి ముందు ఉంచారు. భూసేకరణ అధికారిగా వ్యవహరిస్తున్న ఎస్ డి సి పిసా గ్రామసభల ను తప్పుదోవ పట్టిస్తూ తమ ఓటింగ్ తో సంబంధం లేకుండా సింగరేణి అనుకూలంగా నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. బి టి పి ఎస్ లో మాదిరి భూములు కోల్పోయిన ఆదివాసీలకు కచ్చితంగా ఉద్యోగాలు ఇచ్చి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికే మన ప్రాంత అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టును భూములు ఇచ్చామని ఓసి విస్తరణకు తాము వ్యతిరేకం కాదని తమ అభిప్రాయాన్ని తెలిపారు గ్రామ సభలో నిర్వహించిన తీరును తప్పుపడుతూ 73 మంది గిరిజనులు కోర్టుని ఆశ్రయించగా ఎస్ డి సి ఓపెన్ కాస్ట్ విస్తరణకు తాము భూములు ఇస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తప్పుడు అప్పిడివిడ్లు దాఖలు చేయడం దుర్మార్గమని అన్నారు. న్యాయబద్ధమైన తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని అధికారులు




గమనించాలన్నారు. పరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలలో పారదర్శకత కోసం మాత్రమే తాము న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. చట్టాలు ఉల్లంఘిస్తూ అధికారులు భూ సేకరణ కోసం అనుసరిస్తున్న విధానాలను విచారణ జరిపి పిసా గ్రామసభల తీర్మానాలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. తప్పుడు నివేదికలపై విచారణ జరిపి ఎస్ డి సి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ యోగ్యత పత్రాల ప్రధానం

**కొత్తగూడెం ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు ఫిట్టర్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన బహుకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కే. సంజీవరావు భద్రాద్రి కొత్తగూడెం విచ్చేశారు. ఎలక్ట్రికల్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థి డి. వంశీకృష్ణ మాట్లాడుతూ నాకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని శిక్షణానంతరం స్నైడర్ ఎలక్ట్రికల్ ఇండియా కంపెనీలో నెలకు 12 వేల వేతనంతో ఉద్యోగం లభించింది అని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కే. సంజీవరావు మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప వరమని ఈ అవకాశం ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.

నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి. ఎస్ .ఆర్ ఎం. జి.ఎం ప్రసాద్ మాట్లాడుతూ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఇప్పటివరకు 1711 మందికి పైగా వివిధ కోర్సులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు వీరికి సింగరేణి, కేటీపీఎస్, బీహెచ్ఈఎల్ వంటి ప్రముఖ సంస్థలలోనూ అలాగే కిర్బీబిల్డింగ్స్,




ఎంటార్, హెరిటేజ్ మొదలైన ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగ అవకాశాలు లభించాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రొడక్షన్ ఎన్. సురేష్ చంద్ర, మరియు ఖాదరేంద్ర బాబు లైజన్ ఆఫీసర్, సిహెచ్. శ్రీనివాసరావు మేనేజర్ ఒకేషనల్ ఇన్స్టిట్యూట్, యు. ఎస్.ఎన్. శర్మ, బిన్ను, సాయి, శ్రావణ్, శ్యాం, అలీ విద్యార్థులు పాల్గొన్నారు

## గుడ్ న్యూస్ స్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 29 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బినొయ్, ప్రిన్సిపాల్ టెన్సి ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ఇక్కడ దినోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషకరం ఆయన దేశానికి తన ప్రతిభతో ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినందుకుగాను ఆయనకు గుర్తుగా ఆయన పుట్టినరోజును క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నారు అని తెలియజేశారు.




వ్యాయామ ఉపాధ్యాయుడు వసంత మాట్లాడుతూ హాకీ క్రీడలో ప్రపంచ తమ క్రీడాకారుల్లో ఒకడు ధ్యాన్ చంద్ గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడు భారతదేశ హాకీ క్రీడకు స్వర్ణ యుగంగా పరిగణించబడిన 1929,1932,1936 వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టారు. ఆయన హాకీ ఆడుతుంటే ప్రేక్షకులు ఎంతో ఇష్టంగా చూసేవాళ్ళు ఆయన హాకీ కర్ర పట్టుకున్న మాంత్రికుడుల ప్రత్యర్థులను మాయ చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించేవాడు. ఆయన జన్మదినమైన ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా క్రీడల పట్ల ఆసక్తితో రాబోవు రోజులలో క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి ఏ స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.



